**I. సరైన సమాధానాన్ని ఎన్నుకోండి.**

1. క్రింద ఇవ్వబడిన పదార్థాలలో అయనిక పదార్థం ( )
   A) HCl B) $CO_2$ C) $H_2O$ D) CaO
2. నైట్రోజన్ అణువులు ఏర్పడే బంధాలు ( )
   A) 1 σ 3 π B) 1 σ 2 π C) 3 σ 2 π D) 2 σ 1 π
3. సంయోజనీయ పదార్థాలు క్రింది వాటిలో కరుగుతాయి ( )
   A) ధృవ ద్రావణులు B) అధృవ ద్రావణులు C) గాఢ అయాన్ D) అన్ని ద్రావణులు
4. అమ్మోనియా అణువులు బంధకోణం ( )
   A) $109^{\circ}28^{1}$ B) $90^{\circ}$ C) $107^{\circ}48^{1}$ D) $105^{\circ}$
5. ధృవ సమ్మేళనానికి ఉదాహరణ ( )
   A) HCl B) NaCl C) MgO D) $Na_2O$
6. జడవాయువుల వేలన్సీ ( )
   A) 0 B) 1 C) 3 D) 5
7. ఆక్సిజన్ పరమాణువులోని ఒంటరి ఎలక్ట్రాన్‌ల సంఖ్య ( )
   A) 0 B) 1 C) 2 D) 3
8. కార్బన్ పరమాణువు యొక్క వేలన్సీ ఎలక్ట్రాన్‌ల సంఖ్య ( )
   A) 0 B) 2 C) 4 D) 6
9. క్రింది వానిలో ఎలక్ట్రాన్ లేమి అణువుకు ఉదాహరణ ( )
   A) NaCl B) MgO C) $CH_4$ D) $BeCl_2$
10. రెండు మూలకాలకు చెందిన పరమాణువు అయానిక బంధంలో పాల్గొనాలంటే వాటి మధ్య ఋణ విద్యుదాత్మకతల మధ్య తేడా ఎంత ఉండాలి ? ( )
    A) 0.1 B) 1.0 C) 1.9 D) 9.1

**II. Fill in the blanks.**

11. రెండు వేరువేరు మూలకాలకు చెందిన పరమాణువుల మధ్య ఒక పరమాణువు నుండి మరొక పరమాణువుకు ఎలక్ట్రాన్ మార్పిడి వలన ఏర్పడు బంధం ....................
12. ఋణవిద్యుదాత్మకత స్వభావం గల మూలకాలు ..................... అను ఏర్పరుస్తాయి.
13. సంయోజనీయ బంధంతో కలుపబడిన రెండు పరమాణువుల కేంద్రకాల మధ్య సమతాస్థితి వద్ద గల దూరాన్ని .................. అంటారు.
14. $BeCl_2$ అణువులో బంధ కోణం ......................
15. అయానిక పదార్థాలు ............ ద్రవీభవన స్థానాలు కలిగి ఉంటాయి.
16. బంధంలో పాల్గొనని ఎలక్ట్రాన్ జంటను ..................... అంటారు.
17. అయానిక బంధాన్ని ప్రతిపాదించినవారు ..................
18. సంయోజనీయ బంధాన్ని ప్రతిపాదించినవారు ..............
19. VSEPRT సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవారు ................
20. వేలన్సీ బంధ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది ....................

**II. జతపరచుము.**

| Group – A | | Group – B |
|---|---|---|
| 1. $BeCl_2$ | ( ) | A. పిరమిడ్ ఆకృతి |
| 2. $H_2O$ | ( ) | B. రేఖీయం |
| 3. $CH_4$ | ( ) | C. ముఖకేంద్రక స్ఫటిక నిర్మాణం |
| 4. $NH_3$ | ( ) | D. V ఆకారం |
| 5. NaCl | ( ) | E. చతుర్ముఖీయ ఆకారం |
| | | F. ట్రైగోనల్ బైపిరమిడ్ ఆకృతి |